




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
మంగళవారం | 4 నవంబర్ 2025


# అన్నమయ్య సన్నిధిలో వెంకన్న దర్శనం మహాభాగ్యం

-శ్రీ వెంకటేశ్వరుని స్వామివారిని దర్శించుకున్న చమర్తి



**రాజంపేట ,మేజర్ న్యూస్:** అన్నమయ్య సన్నిధిలో వెంకన్న స్వామినీ దర్శించుకోవడం మహాభాగ్యమని రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట బోయినపల్లి నందు తిరుమల తిరుపతి దేవస్థానం వారు వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా టీటీడీ అధికారుల ఆహ్వానం మేరకు నేడు హాజరై శ్రీ కలియుగ దైవ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని

మిగతా 2లో







# శివనామస్మరణతో మార్మోగిన భవానీ శంకర స్వామి దేవస్థానం

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండల పరిధిలోని నక్కల పల్లె, గ్రామంలో వెలసిన శ్రీ భవానీ శంకర స్వామి దేవస్థానంలో శివనామ స్మరణతో మారుమ్రోగింది. సోమవారం, స్వామి వారి రుద్రాభిషేకం పంచామృతాభిషేకం ఆలయ అర్చకులు అరవింద శర్మ, నిర్వహించగా స్వామి వారి అభిషేకాన్ని అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామి దివ్య దర్శనాన్ని పొందారు. అనంతరం విభూదితో స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయంలో కొలువుతీరిన సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ భవాని, మాత ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం నక్కలపల్లి, గ్రామ ప్రజలు పెద్దలు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో భక్తులు వందలాదిమంది పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామి అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిమంది విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఆ గ్రామ ప్రజలే కాక స్వామివారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి కూడా ఆలయానికి చేరుకుని ఆ ఊరిలో పండుగ వాతావరణం నెలకొంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు విశేష పూజలు ఆలయంలో నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు వెల్లడించారు.



## నా భర్త మరణంపై

# అనుమానాలు ఉన్నాయి,,,



-దర్యాప్తు చేసి న్యాయం చెయ్యండి,,- ఎస్పీకి మహిళ ఫిర్యాదు

- నాకు నా బిడ్డకు న్యాయం చేయాలని ఆంజనేయులు భార్య ఆవేదన...

- నిజ నిజాలు తేలేంత వరకు నా పోరాటం ఆగదు. ఆంజనేయులు భార్య శ్రీదేవి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం నూతన కాలవ గ్రామపంచాయతీ దేవవాండ్లపల్లి చెందిన తన భర్త అయిన దేరేంగుల ఆంజనేయులు మరణంపై తనకు అనుమానంగా ఉందని ఆంజనేయులు భార్య శ్రీదేవి సోమవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళితే దేరేంగుల శ్రీదేవి సుండుపల్లి మండలం మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీ రెడ్డివారి పల్లికి చెందిన

మిగతా 2లో




# కొండ మల్లేశ్వర స్వామి సేవలో చమర్తి

-శివపార్వతులను దర్శించుకున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్



# హైవే రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఇటీవల ఢిల్లీలోని కడప – రేణిగుంట నేషనల్ హైవే నిర్మాణ పనులపై కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ తో కలిసి మర్యాదపూర్వకంగా ఇటీవల కలిశారు. ముక్కా రూపానంద రెడ్డి అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ తక్షణమే రూ.85 కోట్లు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈరోజు నుంచి హైవే రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.

# గుండాలకోనలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరం

## -వైద్య శిబిరాన్ని భక్తులు వినియోగించుకోవాలి డాక్టర్ అన్సారీ



**చిట్వేలి మేజర్ న్యూస్:** గుండాల కోన పుణ్యక్షేత్రంలో భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని ఇటు మధ్య కురిసిన వర్షాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తక్షణమే అన్ని సౌకర్యాలు ఉండాలన్న లక్ష్యంతో చిట్వేలి ప్రభుత్వాసుపత్రి డాక్టర్ అన్సారీ, సోమవారం, గుండాల కోన కర్కాటేశ్వర స్వామి, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ భాషా పర్యవేక్షణలో శిబిరాన్ని నిర్వహించారు. ఎనిమిది కిలోమీటర్లు నడిచి ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్న భక్తులకు తక్షణమే ప్రధమ చికిత్సలు చేసి తగిన మందులను భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సి రాజమ్మ ,సుభాషిని, హరిత, భారతి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ ప్రభాస్ ప్రముఖుగా మండల పార్టీ పదాధికారులతోటి సమావేశం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపుమేరకు నేడు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు మండల పార్టీ ప్రభాస్ ప్రముఖుగా మండల పార్టీ పదాధికారులతోటి సమావేశం నిర్వహించి తరువాత కొన్ని గ్రామాలలో పర్యటించి కార్యకర్త సోదరులతో మమేకమవడం ఎంతో సంతోషదాయకం.

# అన్నమయ్య సన్నిధిలో వెంకన్న దర్శనం మహాభాగ్యం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాళ్లపాక అన్నమయ్య జన్మించిన జన్మస్థలంలో నేడు వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించి ప్రజలకు దర్శన భాగ్యం కల్పిస్తున్న టీటీడీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ దేవస్థానం నందు స్వామివారిని దర్శించుకుని పునీతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. రాజంపేట ప్రాంతంలో అద్భుతమైన తేజస్సుతో కలియుగ దైవాన్ని మన చెంతకు చేర్చిన టిటిడి వారికి, అధికారులకు, ఈ ప్రాంతానికి ఇంత గొప్ప కీర్తిని తీసుకొచ్చిన పద కవితా పితామహుడు అన్నమాచార్యుల వారికి ప్రతి ఒక్కరు రుణపడుతూ, ఈ ప్రాంతంలో జీవిస్తున్నందుకు గర్వించాలని ఆయన తెలియజేశారు.





# కొండ మల్లేశ్వర స్వామి సేవలో చమర్తి

## -శివపార్వతులను దర్శించుకున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కార్తీక మాస సోమవారం రోజున ఒంటిమిట్ట మండలం కోన రాజు పల్లి గ్రామం నందు కొండగట్టున శ్రీ కొండ మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకుని రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కార్తిక మాసం సందర్భంగా శివపార్వతులను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారనీ,కొండ గట్టున కొండ మల్లేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,ఇక్కడి మహత్యం,స్వామి వారి తేజస్సు అద్భుతమని,భవిష్యత్తులో గొప్ప దేవస్థానంగా విరాజిల్లుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా భర్త మరణంపై అనుమానాలు ఉన్నాయ్,,



**(మొదటి పేజీ తరువాయి)**బత్తల సుబ్బారాం వైఫ్ ఆఫ్ బత్తల రెడ్డమ్మలకు జన్మించిన ఐదో సంతానం. 9 సంవత్సరాల క్రితం దేరంగుల నాగయ్య వైఫ్ ఆఫ్ నాగమ్మలకు మూడో సంతానమైన దేరింగుల ఆంజనేయులుతో వివాహమైంది. ఇరువురి దంపతులం ఆడబిడ్డకు జన్మనిచ్చాము. నాలుగు సంవత్సరాల క్రితం మేమిద్దరం జీవన ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన కువైట్‌కి వెళ్లామని, రెండు సంవత్సరాలు జీవన ఉపాధి కోసం అక్కడ పనిచేసే మా భర్త మొదటగా ఇంటికి తిరిగి రాగా ఒక నెల అనంతరం నేను కూడా ఇంటికి తిరిగి వచ్చాననీ, కానీ నా భర్త కువైట్‌కి రాలేదనీ నేను మాత్రమే వెళ్లానన్నారు. కానీ నా ఆరోగ్య సమస్యల వలన ఆదివారం రోజు నేను కువైట్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యమంలో మీ భర్త చనిపోయారంటూ మా భర్తకు సంబంధించిన బంధువులు ఫోన్ చేశారనీ, నేను ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో నా భర్త మృత దేహం వద్దకు చేరుకునే సమయంలో నా భర్త బంధువులు మగవారు ఆడవారు బూతులు తిడుతూ నా పైన నా బిడ్డ నా వెంట నడిచిన నా తోబుట్టువుల పైన దాడి చేసి కొట్టారన్నారు. ఆ సమయంలో ఏమి చేయాలో తెలియని స్థితిలో మాకు తెలిసిన వ్యక్తులతో కె.వి పల్లి మండల పోలీసువారికి సమాచారం అందించామని, కొద్ది సమయం పోలీస్ వారు దేవాండ్లపల్లికి చేరుకుని మమ్మల్ని మా సొంత ఊరికి పంపించే సమయంలో నా భర్త బంధువులు మా పైకి దాడి చేయడానికి ప్రయత్నించి నీ భర్త చనిపోయాడు నిన్ను కూడా అదే సమాధిలో పాతిపెడతాము అని బెదిరించడంతో మళ్లీ కేవీ పల్లి మండల పోలీస్ అధికారికి ఫోనుచేయగా మా కోసం వచ్చిన పోలీసు వారికి అక్కడ దాడికి ప్రయత్నించిన వారికి గట్టిగా మందలించడంతో మా సొంత ఊరికి వెళ్ళిపోయామనీ, నా భర్త మరణం పట్ల తనకు అనేక అనుమానాలు ఉన్నాయని, నా భర్త నోటి నుండి నూరుగు అధికంగా వస్తుందనీ , అలాగే శరీరంపైన గాయాలు కూడా ఉన్నాయనీ, అందుచేత నాకు అనుమానం రావడంతో అన్నమయ్య జిల్లా ఉన్నత స్థాయి అధికారి ఎస్పీ ధీరజ్ కనుబల్లిని కలిసి ఫిర్యాదు చేశామని, అలాగే నా భర్త బంధువులు నుండి నాకు నా బిడ్డకు ప్రాణాన్ని ఉందని, అలాగే పోస్టుమార్టం చేసి నా భర్త మరణంపై నిజ నిజాలు తేలాలని నిజ నిజాలు తేలేంతవరకు పోరాటం ఆగదని తెలిపారు. అలాగే ఎస్పీ సానుకూలంగా స్పందించి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.


**PASSPORT CHANGE OF NAME**

I,SHAIK MAHAMMED (OLD NAME), R/O, D.NO. 2/152,RAYAVARAM (V), T.SUNDUPALLI(M) ANNAMAYYA (DT), A.P., HEREBYCHANGED MY PASSPORT NAME AS SHAIK MOHAMMAD (NEW NAME), S/O.SHAIK SHAFIULLA

## టెట్ పైన ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలి

### -ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి




**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఇన్ సర్వీస్ టీచర్లు కూడా టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన జీవో నంబర్ 36 ను ప్రభుత్వము వెంటనే వెనక్కి తీసుకోవాలని, దానిపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సుండుపల్లె మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2009 విద్యాహక్కు చట్టం ఏదైతే వచ్చిందో దాని తర్వాత ఉపాధ్యాయులుగా ఎపిక ఆయన వారు మాత్రమే టెట్ రాస్తే సరిపోతుందని, అంతకు మునుపు ఉపాధ్యాలుగా నియామకం పొందిన వారు అవసరం లేని విధంగా ప్రభుత్వమే రివ్యూ పిటీషన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అరిపుల్లా, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్ ఏ మున్వర్ భాష, సిపిఎస్ కన్వీనర్ రంజాద్ భాష, సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి ఆంజనేయులు ఇస్మాయిల్ ప్రసాద్ రెడ్డి, భీమ్లా నాయక్, వెంకటరమణ, మణికంఠ ప్రసాద్, శేఖర్ రాజశేఖర్,నాగరాజు నాయక్, నదీమ్,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న టిడిపి నేత సుకుమార్ బాబు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం పుంగనూరు పట్టణం లోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామిని టిడిపి సీనియర్ నాయకుడు, విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు,ఆయన సతీమణి సులోచనలు దర్శించుకున్నారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో పవిత్రమైందన్నారు.ప్రతి సోమవారం భక్తులు స్వామి వారి దర్శనానికి పెద్దఎత్తున తరలి వస్తుంటారన్నారు.ముఖ్యంగా కేదారేశ్వర నోముల వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు.హిందూ ఆచార సాంప్రదాయాలు అన్నిమతాల వారికి ఆదర్శమన్నారు.ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో తులతూగాలని,కూటమి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## అనాథ మృతదేహాన్ని ఖననం చేసిన స్వచ్ఛంద సంస్థ



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరులోని మేము సైతం సమాజం కోసం అనే సంస్థ గుర్తుతెలియని మృతదేహాన్ని ఖగనం చేసిన సంఘటన పీలేరులో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి పీలేరులోని పెద్ద పీర్లమకాన్ వద్ద చక్రేనాయక్ (75) అనే అనాథవృద్ధుడు గత 15 రోజులుగా నడవలేని లేని ఉన్నాడు. చుట్టుపక్కల వాళ్లు ఆహార పదార్థాలను అందించేవారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. ఇతని మృతిని గమనించిన మేము సైతం సమాజం కోసం ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ షాహిన్షా, హసన్ భాష, నౌలక్, షాజహాన్, రిజ్వాన్, ఆదిల్ ఖాన్ ,పి మోదిన్ సాహెబ్, కలకడ బాబు, పి సయ్యద్ బాషా అనువారు మృతదేహాన్ని అంబులెన్స్ లో తీసుకువెళ్లి చిత్తూరు రోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బంకు సమీపంలో హిందూ స్మశాన వాటికలో ఖగనం చేశారు.







## శ్రీ భువనేశ్వరి సమేత భుజంగేశ్వర స్వామి వారి అభిషేక కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** సోమవారం రైల్వేకోడూరు పట్టణం నందు రెండవ కార్తీక సోమవారం శుభసందర్భంగా ఆలయ కమిటీ వారు, ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ భువనేశ్వరి సమేత భుజంగేశ్వర స్వామి వారిని దర్శించుకొని అభిషేకం కార్యక్రమం లో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ప్రజలు వరలక్ష్మి ని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలొ టిడిపి నాయకులు తల్లెం రమణారెడ్డి,మౌలా తో పాటు నలుమూలల నుంచి వచ్చిన భక్తులు,కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



# కేవి.పల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**కె.వి. పల్లి మేజర్ న్యూస్:** మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కేవీ పల్లి మండలంలో నవంబర్ 5వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడనున్నది. ఈ సమావేశం మండల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారులు సమక్షంలో జరగనుంది. ప్రజల సమస్యలను నేరుగా వినిపించి, తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం ఈవేదిక ప్రధాన ఉద్దేశ్యమని కె.వి పల్లి మండల తాసిల్దార్ బి.నరేంద్ర కుమార్ తెలిపారు. మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన సమస్యలు అటవీ, వ్యవసాయ, విద్యుత్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య, విద్య తదితర విభాగాలకు చెందినవి ౦ ఈ వేదికలో స్వీకరించబడతాయని అధికారులు వివరించారు. పౌరులు తమ ఫిర్యాదులు, అభ్యర్థనలు లేదా పరిష్కారానికి ఎదురు చూస్తున్న అంశాలను సమర్పించి తక్షణమే స్పందన పొందవచ్చని తెలిపారు. తహశీల్దార్ బి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ, "దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రజలు స్థానికంగా ఈ వేదికలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలి. ఇది ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే ప్రయత్నం" అని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ ప్రజలకు ఈ సమాచారం చేరేలా రెవెన్యూ సిబ్బంది, సెక్రటరీలు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ విధమైన కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తోందని తాసిల్దార్ బి.నరేంద్ర కుమార్ తెలిపారు. కె.వి పల్లి మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి ప్రయోజనం పొందాలని తాసిల్దార్ బి.నరేంద్ర కుమార్ కోరారు.

## మదనపల్లె పరిసరాల్లో జరుగుతున్న భూ మాఫియాను అరికట్టాలి

### - సబ్ కలెక్టరుకి బహుజన యువసేన నాయకులు విజ్ఞప్తి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పరిధిలోని బీ.కే.పల్లి మరియు కోళ్లబైలు ప్రాంతాల్లో జరుగుతున్న భూ మాఫియా కార్యకలాపాలపై తక్షణమే విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన యువసేన (బీవైఎస్) మదనపల్లి అధ్యక్షులు పునీత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ మాట్లాడుతూ ?కొంతమంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి,వారికి అధికార పార్టీ నాయకుల అండ ఉందని చెబుతూ అసలైన భూమి కేటాయించిన యజమానుల తరపున నకిలీ పట్టాలు సృష్టిస్తున్నారని తెలిపారు.?ఈ నకిలీ పట్టాల ద్వారా వీరే స్వయంగా భూ వివాదాలను సృష్టించి,ఆ తర్వాత వాటిని పరిష్కరించే నెపంతో డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు.దీని ద్వారా నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు.సర్వే నెంబర్ 539/1ఏలో సామాజిక అవసరాల కోసం (కమ్యూనిటీ పర్పస్) కేటాయించిన విలువైన ప్రభుత్వ భూమిని కూడా ఈ మాఫియా ఆక్రమించిందని పునీత్ కుమార్ తెలిపారు.ఆక్రమించిన ఈ సామాజిక ప్రయోజన భూమిని అక్రమంగా విక్రయిస్తూ మరియు ఆ భూమిలో నిర్మాణాలు కూడా చేపడుతున్నారని ఆయన సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.?ఈ మొత్తం వ్యవహారంపై సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించి,సమగ్ర విచారణకు ఆదేశించి,అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే కబ్జాకు గురైన ప్రభుత్వ,సామాజిక భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని బహుజన యువసేన డిమాండ్ చేసింది.భూ మాఫియాకు వ్యతిరేకంగా సబ్‌కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాల న్నారు. నకిలీ పట్టాలు సృష్టించి,ప్రజలను మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పక తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు శ్రీనివాసులు,ఆది, జిలాని,వినయ్, జగదీష్,సాయి కిరణ్,మనీష్,దేవేష్,సంతోష్, సుబ్రహ్మణ్యం, గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
4 నవంబర్ 2025

# వైభవంగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం తాళ్లపాక ముఖద్వారం పక్కన అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్దటీటీడీ వారు నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో చివరి రోజైన ఈరోజు వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు సంప్రదాయ పద్ధంగా నిర్వహించారు. అనంతరం, అష్ట బంధన సమర్పణ, గోపూజ, మహా పూర్ణాహుతి, ప్రథమకాలరాధనము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పదకొండు గంటల సమయంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, తిరుమలతిరుపతిదేవస్థానంల జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో లో ప్రశాంతి, శివప్రసాద్, ఎస్ ఈ మనోహర్, సూపర్డెంట్ మస్తానయ్య, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్, బిజెపి నాయకులు పట్టుపోగుల ఆదినారాయణఆలయ ఇన్స్పెక్టర్ బాలాజీ, తాళ్లపాక మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య తనయుడు టెక్నిక్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఉద్దండం సుబ్రహ్మణ్యం, తాళ్లపాక గ్రామస్తులు అదృష్టదీపుడు, జవాజి మోహన్ రావు, సుదర్శన్, సుబ్రహ్మణ్యం,



రాజశేఖర్ రాజు, రాజంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంథే సత్యం, టిటిడి అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మన్నూరు సిఐ ప్రసాద్ బాబు టిటిడి విజిలెన్స్ సిబ్బంది అధికారులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# జగన్మోహిని అలంకారంలో శ్యామలాంబ



### అమ్మవారి అలంకరణ నిర్వహించిన గ్రామ పురోహితుడు రాయి పెద్ద సతీష్ స్వామి

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రంలోని శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో సోమవారం, శ్యామలంబ జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష అలంకరణ అమ్మవారు ఉత్సవమూర్తి పీఠంపైఅలంకారంలోకొలువుతీరారు. సాయంత్రం శ్యామలాంబ జగన్మోహినిఅలంకారంలోవిశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలోమహిళలు అమ్మవారి సేవలో తరించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు

**సంబేపల్లి మేజర్‌న్యూస్:**రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడా పోటీలకు మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ తెలిపారు. సోమవారం పాఠశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు రాయచోటి లో జరిగిన ఎంపికలలో సాఫ్ట్ బాల్ నందు అండర్ 14 విభాగంలో బాలురలో మోక్షజ్ఞ, బాలికల విభాగంలో నాగదీపిక , అండర్ 17 బాలుర విభాగంలో వెంకట్, మనోజ్‌బీ బాలికల విభాగంలో హర్షిత ఎంపిక



య్యారన్నారు.అలాగే బేస్ బాల్ నందు అండర్ 14 విభాగంలోమోక్షజ్ఞ,బాలికల విభాగంలో నాగదీపిక, అండర్ 17 బాలుర విభాగంలో వెంకట్, బాలికల విభాగంలో హర్షిత ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు పద్మజ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతమైన మోటకట్ల నుండి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపీ కావడం గర్వకారణంగా ఉందన్నారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో వీరంతా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, అలాగే వారికి మంచి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేణు మాధవ్ రాజును పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది చిదంబర రెడ్డి, పద్మావతి, నాగ శేషారెడ్డి, నాగేశ్వర నాయక్, భాస్కర్, ప్రసాద్ రాజు, నరసింహులు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్ట వ్యాధి నిర్మూలనపై పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



- 17 నుండి 30 వరకు జిల్లాలో కుష్టు వ్యాధిపై సర్వే
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై రూపొందించబడిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నట్లుగా పేర్కొన్నారు. అంగవైకల్య నివారణకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించి వారికి క్రమం తప్పకుండా చికిత్స అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలను గుర్తించి వైద్య సేవలు అందిస్తే వ్యాధి పూర్తిగా నయమవుతుందని జిల్లాలోని ప్రతి ఒక్కరికి వ్యాధి పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఎంహెచ్ఓ లక్ష్మీ నరసయ్య, జిల్లా టిబి అధికారి రాధిక, మెడికల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి పాత బస్టాండ్, పాత బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టడం జరిగింది.ర్యాలీ అనంతరం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాజంపేటలో ఎప్పటి నుంచో ఐఏఎస్ హోదా కలిగి ఉందని అదేవిధంగా రాజంపేటలో రవాణా సౌకర్యం,నీటి వనరులు,ఖనిజ సంపద,ప్రైవేటు యూనివర్సిటీ, అన్నమయ్య జన్మస్థలం అనేక వాటికి పుట్టినిల్లు రాజంపేట అని తెలిపారు. అన్ని వసతులు కలిగిన రాజంపేటనుజిల్లాచేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈర్యాలీలోదివ్యాంగుల క్రికెట్ క్రీడాకారుడుశివకోటి, ఉపాధ్యక్షుడు ఖాదర్బాషా, చంద్రశేఖర్, పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బ నరసారెడ్డి, కృష్ణ,సెక్రెటరీ వెంకట ప్రసాద్ వివిధ మండల విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు పాల్గొన్నారు.



# జోగి రమేష్ అరెస్ట్ అక్రమం

- ఇది కక్ష సాధింపు కాకపోతే ఇంకేమంటారు
- వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట వల్ల 9 మంది భక్తుల దుర్మరణంపై ప్రజల దృష్టి మళ్లించేందుకే తాజాగా జోగి రమేష్ అక్రమ అరెస్టు చేయడం జరిగిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీ, సరఫరా, అమ్మేది అంతా టిడిపి వారే బురద జల్లేది అరెస్టు చేసేది మాత్రం వైసిపి వాళ్లపైన అని అన్నారు. కేవలం ప్రతీకారం కోసం జోగి రమేష్ ని అరెస్ట్ చేశారు.ప్రజలతో కలిసి కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతాం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేధావుల సంఘం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపన సంజీవయ్య పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న పశు వైద్యశాలలు

### పట్టించుకోని అధికారులు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మోటకట్ల దేవపట్ల శెట్టిపల్లి పశు వైద్యశాలలుకూలడానికి సిద్ధంగా ఉన్నాయి పశువైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బంది గదులలో కూర్చుని ఉండడానికి భయపడి వరండాలలో కూర్చొని వైద్యం చేయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు వర్షాకాలం అయితే మొత్తం తడిసి పోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు మందులు కూడా నాని పోవడంతోఏంచేయాలోఅర్థంకావడంలేదనిచెబుతున్నారు పలుమార్లు సిబ్బంది సంబంధితఅధికారులకుతెలియజేసినఎటువంటిఫలితం లేదని పేర్కొంటున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కూలుతున్న పశువైద్యశాలల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని రైతులు సిబ్బంది కోరుతున్నారు.

# ధైర్య సాహసాలకు ప్రతీకలు గైడ్ కెప్టెన్లు

- బాలికల ఎదుగుదలకు ప్రేరణగా నిలవాలి
- లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరి సుధాకర్ వెల్లడి




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బాలికలకు ఆదర్శప్రాయులు, ధైర్యసాహసాలకు ప్రతీకలు గైడ్ కెప్టెన్లని శిక్షణలో పాల్గొన్న లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరిసుధాకర్ అన్నారు. రాయచోటి లోని డైట్ నందు సోమవారం నుండి ప్రారంభమైన బేసిక్ గైడ్ కెప్టెన్ల 7 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా గైడ్ కెప్టెన్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాలికల్లో సేవాభావం, క్రమశిక్షణ, ధైర్యం, సాహసం వంటి మానవీయ విలువలను పెంపొందించడంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. వారు కేవలం శిక్షకులు మాత్రమే కాకుండా, బాలికలకు ఆదర్శంగా నిలిచి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ ఇవ్వాలన్నారు. భవిష్యత్తు సమాజ నిర్మాణంలో గైడ్ కెప్టెన్ల కృషి మరింత పెరగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్లు సుజాత, జిల్లాలోని 55 మంది బేసిక్ గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

# వివేకానంద ఆశయం ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం కావాలి

- మునిగోపాలకృష్ణ దంపతులు,ప్రముఖుల ఆకాంక్ష
- అట్టహాసంగా ఫౌండేషన్ నాలుగో వార్షికోత్సవ వేడుకలు





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లి ముఖ్య కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద ఆశయం ఫౌండేషన్ 4వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అటహాసంగా జరిగాయి.నీరుగట్టువారిపల్లె కట్లా టపల్లి రోడ్డులో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం నందు వివేకానంద ఆశయం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదన పల్లి ఎంవిఐ శివలింగయ్య,విఎస్ఆర్ గ్రాండ్స్ సుధాకర్ రెడ్డి,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ, ధనలక్ష్మి,పోలీస్ రామ్మూర్తి,బిజెపి నాయకులు కొరముట్ల వెంకటేష్,ది టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు,ఓం శాంతి మహిళా ప్రతినిధి పద్మావతి,డాక్టర్.ఆఫ్సర్ షరీఫ్,గోల్డెన్ మినర్వా మధు,థిల్లానా వ్యవస్థాపకుడు వెంకటేష్,లయన్స్ అభయ క్లబ్ సుబ్బారెడ్డి,కమల్ బాషా,హిందూ చైతన్య వేదిక బాలాజీ అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంవిఐ శివ లింగయ్య మాట్లాడుతూ చిన్నవయసులోనే పెద్ద బాధ్యతలు నిర్వహిస్తున్న ఫౌండర్ భాను ప్రకాష్ సేవలను అభినం దిం చారు.ప్రచారానికి దూరంగా ఎంతోమందికి అనేక విధాలుగా సహాయం చేస్తూ,యువతకు ఆదర్శంగా నిలచారని కొనియాడారు.అనంతరం డాక్టర్ఎన్. మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతులు మాట్లాడు తూ ఫౌండేషన్ ఆశయాలు నిర్విఘ్నంగా జరగా లని,సమాజాని ఆదర్శంగా నిలిచి,యువతకు స్ఫూర్తినినింపాలనిఆకాంక్షించారు.అలాగే ఫౌండే షన్ వ్యవస్థాపకుడు ఆశయాలకు అను గుణంగా తమవంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. నాలుగేళ్లుగా ఫౌండేషన్నువిజయవంతంగా నిర్వహించిన బృం దానికి శుభాకాంక్షలు తెలిపారు .పలువురు వక్తలు మాట్లాడుతూ మదనపల్లెలో యువత ఆదర్శంగా ముందుకు వచ్చి అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి సందేశం ఇస్తున్నారని అభిన ందించారు.అనంతరం కార్యక్ర మానికి హాజరైన అతిథులను దుశ్శాలువ,జ్ఞాపికలు పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,వివేకానంద ఆశయం ఫౌండేషన్ సభ్యులు,ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం ఏర్పాటుతో మారనున్నమదనపల్లెకు మహర్దశ

– పారిశ్రామిక అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు మెరుగు – జనసేన పార్టీ జిల్లా నాయకులు రాయల్ గణి హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** త్వరలో జిల్లా కేంద్రం కానున్న నేపథ్యంలో మదనపల్లె రూపు రేఖలు మారనున్నాయని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు రాయల్ గణి పేర్కొ న్నారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లడుతూ గత వైసిపి నాయ కుల స్వార్థం కోసం మదనపల్లెను జిల్లా కాకుండా చేశారన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సుముఖతకు తెలుపడం శుభసూచకమన్నారు.అసెంబ్లీ సమా వేశాల్లో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ మదనపల్లె జిల్లా అంశాన్ని ప్రస్తావించి శభాష్ అనిపించుకున్నారన్నారు.అటు బెంగళూరు,ఇటు చైన్నై మహా నగరాలకు మదనపల్లి సమీపంలో ఉండడంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెంద డానికి సానుకూల అంశమన్నారు.పరిశ్రమలు వస్తే నిరుద్యోగులకు పుష్కలంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేతకానితనంతో కడప – రాయచోటి – బెంగ ళూరురైల్వేవెనక్కివెళ్ళిపోయిందన్నారు.తిరిగి కూట మి ప్రభుత్వం ప్రస్తుతం కడప – మదనపల్లె – బెంగళూరు రైల్వే లైను నిర్మాణానికి సానుకూలంగా ఉందని,అదేవిధంగా ఒక విమానాశ్రయం నిర్మా ణానికిసైతంప్రభుత్వంసిద్ధంగా ఉందన్నారు. కావు నజిల్లాఏర్పాటుఅయితేమదనపల్లి పరిసర ప్రాంతా ల్లో భూముల విలువలు పెరిగడమే,ఇక్కడ ప్రాంత ప్రజలచిరకాలఆకాంక్ష నెరవేరుతుం దన్నారు. మద నపల్లెజిల్లాఏర్పాటుకుసహకరిస్తున్న సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,కూటమి నాయకులకుకృతజ్ఞతలుతెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర,చక్రి పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి: ప్రధానోపాధ్యాయులు






**చిట్వేలి మేజర్న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు వివిధ నైపుణ్యాల యందు శిక్షణను పెంపొందించుకోవాలని, చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, సోమవారం ,తెలిపారు.రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నేడు పాఠశాలలోని విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్య పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేలు నందు వృత్తి విద్య విభాగానికి సంబంధించి ఉన్న ట్రేడ్ లలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ కలవు.ఆయా విభాగాలలో ఉపాధ్యాయులు చిన్న బాబు,రఫీ,నాగమణి లు 9వ. తరగతి మరియు 10వ.తరగతి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి పోటీలకు సిద్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,నేటి సమాజంలో విద్యా ర్థులు, యువత తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికలు చాలా అవసరం. ఆ వేదికల్లో ఒకటి నైపుణ్యాభివృద్ధి పోటీలు ఇవి కేవలం పోటీలు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, ప్రావీ ణ్యానికి దారితీసే మార్గాలని,ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని,ఈ పోటీలు ఈ విద్యార్థిలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడంలో సహాయపడతాయని తెలిపారు.వృత్తి విద్య ఉపాధ్యాయులు చిన్న బాబు,రఫీ మరియు నాగమణి మాట్లాడుతూ,విద్యార్థులందరూ వారి యొక్క చదువుతోపాటు మారుతున్న కాలానికి అవ సరమయ్యే వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో వివిధ రంగాలలో రాణించవచ్చని తెలిపారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జరిగిన పోటీలకు సంబం ధించిఎన్. బృంద ,దీక్ష, ఎన్ .జాహ్నవి విద్యార్థులు ఫైర్ వాల్ నెట్వర్కింగ్ విభాగంలో, లోకల్ ఏరియా నెట్వర్కింగ్ అంశానికి సంబంధించి పి. భవ్య ఎస్. గాయత్రి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక య్యారు.ఎలక్ట్రానిక్స్ విభాగానికి సంబంధించి జి. రిహాన్ ఎస్ .ముజాహిద్ జె.రక్షిత జి.వైష్ణవిలు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.ఫుడ్ ప్రాసెసింగ్ విభాగానికి సంబంధించి జై.హర్షిత, పి.బావాని ఎన్.నవిత, కె.చేతనలు జిల్లా స్థాయికి ఎంపి కవ్వడం జరిగింది.పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహూకరించడం జరిగింది. జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలు ఈనెల 7వ తేదీన రాయచోటి నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్, వెంకటరమణ,సోఫియా, విజయలక్ష్మి, సుజాత, సుహాసిని, శిల్పకళ, పెంచలయ్య , ప్రవీణ్ కుమార్, మధు, ఈశ్వర్ రాజు మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలలో ప్రతిభ కనబరిచిన రెడీవారిపల్లి పెద్దవీడు విద్యార్థిలు




**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేట నందు జరిగిన జిల్లా స్థాయి ఎస్. జి .ఎఫ్ గేమ్స్ సాఫ్ట్ బాల్ మరియు బేస్ బాల్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డివారి పల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అండర్ 17 విభాగమునందు జి వెంకట నరసింహ మరియు కె రాజేష్ తొమ్మిదవ తరగతి మరియు అండర్ 14 బేస్ బాల్ నందు జే మణికంఠ అదే విధంగా కడప మాంటిసోరి స్కూలు నందు జరిగినటువంటి జిల్లా సెలక్షన్స్ వాలీబాల్ అండర్ 14 బాలికలు బి వైష్ణవి మరియు బి వర్షిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శివయ్య తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేసినటువంటి వ్యాయామ సంచాలకులు ఆర్ రవీంద్ర రాజు ను పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు కమిటీ చైర్మన్ అభినందించారు.

# మిట్స్ విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ స్కాలర్షిప్స్



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎంసిఏ,ఎబిఏ బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్స్ లభించినట్లు సోమవారం యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారి పరివర్తన్ ఈసీఎస్ఎస్ ప్రోగ్రాం – 2025–26 ద్వారా నిరుపేద నేపథ్యాల నుండి ప్రతిభావంతులైన ఆర్థికంగా అవసరమైన విద్యార్థులకు మద్ద తునిచ్చే లక్ష్యంతో 32 మంది ఎం.సి.ఏ ఎం.బి.ఏ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.75 వేలు ఇద్దరు బీటెక్ విద్యార్థులకు రూ.50 వేల చొప్పున 34 మందికి విద్యార్థులకు మొత్తం రూ.25,00,000 లభించినట్లు ఆయన తెలిపారు. ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులను యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్చౌదరి,ఎగ్జిక్యూటివ్డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఎం.సి.ఏ విభా గాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,స్టూడెంట్ అఫైర్స్ సీనియర్ మేనేజర్ డాక్టర్ పి.అథాహర్ సమీనా మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# త్రేతేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన పోతు గుంట

**రాజంపేట,మేజర్న్యూస్ :** కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరిం చుకుని పవిత్ర పుణ్యక్షేత్రమైన రాజంపేట మండలం హత్యరాల కామాక్షి త్రితేశ్వర స్వామి ఆలయంలో శ్రీశైలం ఆలయం ట్రస్టు బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన త్రేతేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోతు గుంట రమేష్ నాయుడుని శాలువాలతో సత్కరించారు. ఆలయ ఈవో వెంకటసుబ్బారెడ్డి సక్రమంగా ప్రోటోకాల్ పాటించకపోవడంతో శ్రీశైలం ఆలయ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రోటోకాల్ పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, పూల బాలాజీ, గుండ్రాతి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులందరూ తమతమ బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలి

– రక్తదాన ఆవశ్యకత గురించి ప్రతిఒక్కరికి అవగాహన

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ విజేత కోచింగ్ సెంటర్ నందు సోమవారం హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత రక్తవర్గీకరణ కార్యక్రమం నిర్వహించి హెల్పింగ్ మైండ్స్ బృందం గుర్తింపు కార్డులని పంపిణీ చేసింది. ఈ సంద ర్భంగా శ్రీ విజేత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు శంకర్ యాదవ్ మాట్లా డుతూ చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని, మదనపల్లి పట్టణంలో హెల్పింగ్ మైండ్స్ సేవలు ఆదర్శనీయమని,సంస్థ వ్యవ స్థాపకుడు తమ ట్యూషన్ పూర్వ విద్యార్థి కావడం తమకు కూడా గర్వకారణ మని హర్షం వ్యక్తం చేశారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమతమ బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలని తాను చదువుకున్నట్యూషనులోప్రతిసంవత్సరం విద్యార్థులకు ఉచిత రక్తవర్గీ కరణకార్యక్రమంనిర్వహించిరక్తదాన ఆవశ్యకత తెలియజేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలోవాలంటరీబ్లడ్‌బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ ,హెల్పింగ్‌మైండ్స్‌సభ్యులు సునీల్,సమీర్,అమీన్,సైసావలి పాల్గొన్నారు.

## నీటిసంఘం సభ్యుల చొరవతో చెరువులకు జలకళ

– హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని పెద్దచెరువు మొరవలో అడ్డుగా ఉన్న చెట్లను నీటిసంఘం ఉపాధ్యక్షులు మద్దేపల్లి శంకర,రైతులు సహకారంతో తొలగించారు. చాలారోజుల తరువాత చెరువు నిండుగా వుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బి.కొత్తకోట నగర పంచాయతీ కమీషనర్ జి.వి.పల్లవి స్పందించడంతో పెద్దచెరువు మొరవలో అడ్డుగా ఉన్న వ్యర్థాలు పంచాయతీ కార్మికులు తొలగించారు. హెచ్ఎన్ఎస్ ,ఇరిగే షన్ అధికారులు నీటి సంఘం ఉపాధ్యక్షుల చొరవతో ట్టచివరికి బి.కొత్తకోట నగరపంచా యతీ పరిదిలోని పెద్దచెరువు నిండి జలకళను సంతరించుకుంది. వర్షపునీటిని పొదుపు చేసేం దుకునీటిసంఘంసభ్యులుచూపుతున్న చొరవపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మదనపల్లె పట్టణంలో రేపు కురబల ఆత్మీయ సమావేశం

– జయప్రదం చేయాలని బెల్లె రెడ్డిప్రసాద్ పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీ అనగా (బుధవారం) ఉదయం 10 గంటలకు మదనపల్లె పట్టణం,రింగు రోడ్డు నందు గల శ్రీరామ కళ్యాణ మండపంలో కురబల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ముఖ్యంగా పట్టణంలో శ్రీశ్రీశ్రీ శ్రేష్ఠ కనకదాస విగ్రహం ఏర్పాటు,కనకదాస భవన నిర్మాణం,వైకుంఠ రథం నిర్వహణ వ్యయం కురబ సంఘం డివిజన్ కమిటీలో మార్పులు,చేర్పులు తదితర అంశాలపై చర్చి ంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా శివాలయం చైర్మన్ కొప్పల వెంకటరమణ శివాలయం డైరెక్టర్ మల్లిక,వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దుబ్బిగాళ్ల భాస్కర్,కదిరి మల్లికా రాజ్ కుమార్లకు కురబ సంఘంఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున డివిజన్ పరిధిలోని కురబ సంఘం నాయకులు,కురబ కులబాంధవులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్‌టియు ఆధ్వర్యంలో కొత్త ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** 2025 మెగా డీఎస్సీ లో సెలెక్ట్ అయి మండలంలో విధులలో చేరిన 30 మంది ఉపాధ్యాయుల కు రాష్ట్రోపాధ్యాయ సంఘం సుండుపల్లి శాఖ సర్వీస్ రిజిస్టర్ లను అంద జేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివా రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకి ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని కొత్తగా నియమితులైన ఉపా ధ్యాయులు నిబద్ధతో పనిచేసి ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను అందిస్తే విద్యార్థులు ఆ ఉపాధ్యాయుడిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని అన్నారు. నూతన ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించుకొని అత్యుత్తమ బోధననుఅందించాలని,ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కరించడంలో ఎస్‌టియు ముందుం టుందని, సర్వీస్ విషయంలో గాని,ఇతర సమ స్యలుగానీ



ఎస్‌టియు మండల నాయకుల దృష్టికి తీసుకువస్తె అధికారులతోమాట్లాడిపరిష్కరిస్తామని తెలియ చేశారు. మండలవిద్యాశాఖదికారులు-1,2 వెంక టేష్‌నాయక్,రవి నాయక్ మాట్లాడుతూ ఎస్‌టియు సంఘం వారు అందచేయడం అభి నందనీయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్టనాయకులు అరిపుల్లా, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మున్వర్ భాష, సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి ఆంజనేయులుఇస్మాయిల్ ,భీమ్లా నాయక్,గణపతి, ప్రసాద్ రెడ్డి, వెంకట రమణ నాయక్,మణికంఠ ప్రసాద్,సీ.పీ.యస్‌కన్వీనర్ అంజద్ బాషా, రాంప్రసాద్,. నదీమ్. హుస్సేన్ బాషాపాల్గొన్నారు

# పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం విద్యార్థులు సంఘీభావం ర్యాలీ

**ఈనెల 10వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో పీలేరు రెవెన్యూ డివిజన్ కు ఆమోదం తెలపాలి – పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి డిమాండ్**



**పీలేరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు ను రెవిన్యూ డివిజన్ చేయాలని పీలేరు సాధన సమితి జిల్లా కన్వీనర్ నడిమి కండ్రిక సుధాకర్ బాబు అధ్యక్షతన ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు భారీగా మద్దతు లభిస్తుంది. నేటికీ రిలే నిరాహార దీక్ష 5వ రోజుకు చేరడంతో డీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మాల తోటి నరేష్ లు విద్యార్థులతో కలిసి పీలేరు అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి పీలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అందరూ కలిసికట్టుగా నినాదాలు చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య లు మాట్లాడుతూలి పీలేరు రెవెన్యూ డివిజన్ చేయడం ప్రజలకు ఎంతో అవసరం అని మంత్రివర్గ ఉప సంఘం సూచన మేరకు ఈనెల 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో పీలేరు రెవిన్యూ డివిజన్ కు ఆమోదం తెలపాలని కూటమి ప్రభుత్వాన్ని వీరు డిమాండ్ చేశారు. మదనపల్లి జిల్లాలో రెవెన్యూ డివిజన్ కేంద్రానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న కేంద్రం పీలేరు మాత్రమేనని పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు పుంగనూరు నియోజకవర్గంలోని సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల మరియు చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రవారిపాలెం ,చిన్నగొట్టిగల్లు మండలాలతో కలిపి ఒక పెద్ద రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే, ప్రజలకు, పరిపాలనకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు కూడా అనుకూలంగా ఉంటుందని వీరు తెలిపారు. కూటమి ప్రభుత్వం పీలేరు చుట్టుపక్కల మండలాల ప్రజల మనోభావాలు గౌరవించి పీలేరు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిం చాలని ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీ నేపథ్యంలో మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తున్న వేల ప్రధాన నగరాలైన తిరుపతి, చిత్తూరు, రాయచోటి ,మదనపల్లి ప్రాంతాలకు అతి దగ్గరగా ఉన్న అందరికీ సౌఖ్యవంతమైన పీలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తే ఆయా శాఖల కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు సకాలంలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని కావున ఈనెల 10వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో పీలేరు రెవెన్యూ డివిజన్‌కు ఆమోదం దక్కేలా స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఒంటిగంటకు రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్‌లు విచ్చేసి సంఘీభావం ప్రకటించి దీక్ష చేస్తున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా రేపు విజయవాడలో మంత్రివర్గ ఉప సంఘం సభ్యులను కలిసి పీలేరు రెవెన్యూ కేంద్రం చేయాలనే విషయంపై వినతి పత్రం సమర్పించాలని తీర్మానించడం జరిగిందని వీరు తెలిపారు. ఐదవ రోజు కొనసాగిన దీక్షలో మాల మహానాడు ఐక్యవేదిక రాయలసీమ జిల్లాల కన్వీనర్ చీకటపల్లి రామాంజులు, ఎండి పిఎస్ నాయకులు అమృతపురి మల్లికార్జున, వగళ్ల ఆంజనేయులు, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి గురవయ్య, పల్లె పోగు హరినాధ, దళిత నాయకులు తిమ్మయ్య, ప్రసాద్, నాగలేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రంగంపల్లి రైతులకు యూరియా పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి

**డిబీటీ పద్ధతిలో ఒక్కొక్క రైతుకి 2 బస్తాలు చొప్పున యూరియా పంపిణీ**

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం లోని రంగంపల్లి గ్రామంలో మరియు రెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం ను సందర్శించి సిబ్బందితో కలిసి రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు డిబిటి పద్ధతిలో 2 బస్తాలు చొప్పున సిబ్బంది యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. బయోమెట్రిక్ పద్ధతిలో ఆధార్ కార్డు నెంబరు నమోదు చేసుకుని రైతులకు యూరియా అందిస్తాము అని తెలియ జేశారు. రైతులు అనవసరంగా యూరియా పంట పొలాలకు వాడకూడదు సిఫార్సు మేరకు మాత్రమే వినియోగించాలిఅని తెలిపారు. నత్రజనీ ఎరువులు అధికంగా వాడడం వలన రసం పీల్చే పురుగుల ఉధృతిఎక్కువగాఅవుతుందని తెలిపారు. ఉదాహ రణకు తెల్ల దోమ వంటి చీడపీడలు అధికంగా పంట పొలాలని ఆశిస్తాయని తెలియజేశారు అదేవిధంగా పంటలు ఏపుగా పెరిగి సున్నితంగా



తయారవుతాయని తెలిపారు. ఈ విధంగా పంట దిగుడులపైప్రభావం చూపుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎన్.మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించాలి

■ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ■ అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మ కమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్ట కుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించినదరఖాస్తులనుక్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో, బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్.ఎల్.ఏ. దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోంద న్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలుఅధికారులవద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానినిఎలాపరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లాకలెక్టర్‌స్నాక్స్,వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఅర్జీదారులుతమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలనిసంబంధితఅధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్తకలెక్టర్ఆదర్శ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మునగ వ్యవసాయం ఆధాయ అభివృద్ధి కారకమని జిల్లా జీవనోపాదుల ప్రాజెక్ట్ మేనేజర్ కోళ్ల



**వీరవల్లి మేజర్ న్యూస్** : మునగ వ్యవసాయం ఆధాయ అభివృద్ధి కారకమని జిల్లా జీవనోపాదుల ప్రాజెక్ట్ మేనేజర్ కోగంగార్జున పేర్కొన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో మండల అనుబంధ సంస్థల అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుచు మునగ రైతులకు ఉపాధి పథకం ద్వారా ఒక ఎకరానికి 1.17 లక్షలు వర్తిస్తాయన్నారు.మండలంలోని వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ, ఉధ్యాన శాఖల సమన్వయము తో చేయడం జరుగుతుందన్నారు. తమిళనాడులోనిపెర్యాకులంయూనివర్సిటీనుండి మేలురకం మునగ విత్తనాలు తెప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీయం ఖాదర్ వలి, మండల వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, ఉపాధి హామీ ఏపీఓ చంద్రకళ, సీసీలు గంగాధరం,సుధాకర్,నాగేంద్ర, యాంకర్ పర్సన్ అనిత, సిఆర్పి. లు జ్యోతి,రెడ్డెమ్మ,అనురాధ,రైతుమిత్రలుజనమేజయుడు,వెంకటేష్ పాల్గొన్నారు.

# పోతు గుంట ఆధ్వర్యంలో బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి నేడు ఒంటిమిట్ట మండల బిజెపి విస్తృతస్థాయి కార్య కర్తల సమావేశం మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండల చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు విచ్చేసి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కేడర్ మొత్తం సమయత్వం కావాలని వారి సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అలాగే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరు కూడా స్వదేశీ వస్తువులు వినియోగించుకోవాలని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటికి కరపత్రము మరియు స్టిక్కర్ అతికించి ప్రజలను జాగృతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్ర మోడీ స్వచ్ఛమైన నీతివంత మైన పాలన సాగిస్తూ ప్రపంచ దేశాల్లో నాలుగో ఆర్థిక శక్తిగా భారత ఎదిగే విధంగా పనిచేస్తారని వారికి మద్దతుగా వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూపనిచేయాలనివారుతెలిపారు ఈ కార్యక్ర మంలో ఒంటిమిట్ట చెరువు అధ్యక్షులు గంగిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ ఇతర మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక యువకులు పార్టీలో చేరడం జరిగింది.



# వివాహిత ఆత్మహత్య



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** దేవ రింటి మౌనిక (25) వివాహిత వాజ్ మాల్ తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ రవికుమార్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు దేవ పట్ల గ్రామం అంబేద్కర్ నగర్ కు చెందిన మౌనిక కు రెండు సంవత్సరాల క్రితం అట్లూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సునీల్ అనే యువకుని తో వివాహం చేసినట్లు తెలిపారు వీరికి ఆరు నెలల కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మౌనిక రెండు నెలల క్రితం పుట్టింటికి వచ్చినట్లు తెలిపారు. భర్త తమ ఇంటికి వెళదామని పిలవగా వేరు కాపురం విషయమై ఇరువురి మధ్య వాగ్వాదం జరగడంతో మౌనిక తల్లిదండ్రులు అల్లుడికి నచ్చజెప్పి కొద్దిరోజుల తర్వాత కాపురానికి పంపుతామని తెలిపారు అన్నారు దీంతో మనస్థాపానికి గురైన మౌనిక ఆదివారం రాత్రి వాజ్ మోల్ తాగడంతోగుర్తించిన తల్లిదండ్రులు రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు పరిస్థితి విషమించడంతో కడపకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారంఉదయంమృతిచెందినట్లు తెలిపారు ఈ మేరకు మృతురాలు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చేలోనే వదిలేసిన బొప్పాయి పంట : తుఫాను దెబ్బకు ఉన్న బొప్పాయి పాయే



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** నానా కష్టాలు పడి లక్షలకు లక్షలు పోసి సాగు చేసిన బొప్పాయి పంట చేనులో నరికేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొద్దో గొప్ప ఉన్న బొప్పాయి ఏదో ఒక విధంగా ఆదుకుంటుందిలే అనుకున్న రైతుకు తుఫాను దెబ్బ రైతును కుదేలు చేసింది. ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది బొప్పాయి రైతులతో చెడుగుడు ఆడుకున్నారు. ఆశతో సాగు చేసే బొప్పాయిలో ఆసిరకం విత్తనాల మొలకలు రైతులకు అందిస్తున్నారన్న భావన రైతు మనసులో ఏర్పడిపోయింది. స్వచ్ఛమైన రెడ్ లేడీ 786 అన్న రకం ఒక కిలో లక్షల్లో ధర పలుకుతుంది. అదే విత్తనాలతో మొలకలు వేసి రైతు కందిస్తే ఎక్కడలేని దిగుబడి వస్తుందని అగ్రికల్చర్ అధికారుల సూచనలు కానీ ఇప్పటికే విత్తనాలు తెచ్చి మొలకలు సాగు చేసే దళారీ వ్యవస్థ ఎక్కడి పడితే అక్కడ ఉంది. రైతు నష్టపోతాడు అని తెలిసిన ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని అనుమతులు లేకుండా లక్షల సంఖ్యలో బొప్పాయి మొలకలు సాగు చేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నా వాదన రైతుల నుండి భిన్నంగా వినిపిస్తున్నాయి. రైతురోడ్డెక్కి నిరసన తెలిపిన ప్రయోజనం లేకుండా పోయింది. ముఖ్యంగా బొప్పాయి పంట సాగులో రైల్వే కోడూరు నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుంది. ఇక్కడ రైతాంగం నమ్మిన వారికి ద్రోహం చేయరు రైతులను నమ్మించి ద్రోహం చేసే దళారి వ్యవస్థ పెట్టరేగిపోతుంది. అరికట్టాల్సిన యంత్రాంగం ఏమైంది అన్న మాట ప్రశ్న గానే మిగిలిపోతుంది. డిసెంబర్, నెల నుండి మరల బొప్పాయి సాగుకు రైతులు సిద్ధమవుతారు. ఒక ఎకరాకు 80 వేల రూపాయలు ఖర్చుపెట్టి సాగు చేసిన పంట కళ్ళ ముందే చేతికి రాక ఆ చేతికి అప్పులు వచ్చేలోపు ఆ అప్పులు ఎలా తీర్చాలని తెలియక మరలా బొప్పాయి పై రైతులు మక్కువ చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మొలకలు విచ్చే వ్యాపారులు దళారులు రైతులను వారి కనుసన్నల్లో ఇరికించుకుని మీకు మొలకలు ఇచ్చాం మేమే కోత కోస్తాం అంటారే తప్ప తీరా కోతకువచ్చేసమయానికిమద్దతు ధర అందిం చ కుండా రైతు గొంతు కోసే విధంగా ధరను ఏర్పాటు చేస్తూ వారు ఇస్తానుసారంగా వ్యాపారులు సాగిస్తున్న తీరు రైతులకు ఆందోళన పెడుతుంది. ఈ ఏడాది సాగు చేసిన బొప్పాయిలో రైతులకు అంతంతమాత్రమే మిగిలింది తుఫాను ప్రభావానికి ముందు కొద్దిపాటి ఉన్న బొప్పాయి కాయల పాలు, తీసేందుకు ప్రత్యేకంగా రైతులు పాల సేకరణ వారి కోసం ఎదురుచూపులు చూస్తారు. అందులో అయినా ఒక రూపాయి వస్తుందేమోనన్న ఆశ. ఆ యాస కూడా నిరాశలయ్యాయి. పాలు తర్వాత ఉన్న బొప్పాయి కాయలను చిన్నపింద నుండి కోసుకొని పోయి షరీఫ్ తయారీ కేంద్రానికి తరలిస్తారు. అది కూడా దొరకక పాలకు వచ్చే వ్యాపారులు లేక ఏమి చేయాలో అర్థం కాక ఉన్న కాస్త కాయలను కూడా దుక్కి దున్నేందుకు చెట్లు నరికేయాల్సిన పరిస్థితి బొప్పాయి సాగు చేసే రైతుకు ఏర్పడింది. ఇకనైనా సాగు చేసే విధానంపై రైతులుఅందిస్తున్నబొప్పాయి మొలకలపై మొలకలు సాగు చేస్తున్న నర్సరీలపై ప్రత్యేక దృష్టి ఉన్నత స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన విధానాన్ని తీసుకువస్తే రైతులకు మేలు జరుగుతుందని బొప్పాయి రైతులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలను మంత్రిసోదరుడు నియోజవర్గం టిడిపి నాయకుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి సోమవారం పరామర్శించారు . మండలంలోని రాచపల్లి పంచాయతీ బాల్ రెడ్డి గారి పల్లికు చెందిన టిడిపి కార్యకర్తలు శివారెడ్డి మోహన్ రెడ్డి లను సోమవారం ఆయన పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ప్రమాదం ఎలాజరిగిందిప్రస్తుతంఆరోగ్యంఎలాఉంది అడిగి తెలుసుకున్నారు ప్రయాణిం చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు కుటుంబ సభ్యులను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట రాచపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి రామ్మోహన్ రెడ్డి మదన్మోహన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీపీపీ విధానాన్ని రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు

### మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం – రామసముద్రం మండలంలో విస్తృతంగా కోటి సంతకాల సేకరణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.సోమవారం రామసముద్రం మండలం మాలేనత్తం,మినికి, రాగిమా కులపల్లి,అరికెల, మానేవారిపల్లిలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు.17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పే పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ విధానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. తక్షణం పీపీపీ విధానం రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నడపాలని కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పేదలకు వైద్యం అందకుండా చేసే పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని,ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేస్తూ మద్దతు ఇవ్వడం జరుగుతోందని వివరించారు. కూటమి ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి,సి.హెచ్. రామచంద్రారెడ్డి, జయరామిరెడ్డి, గెవెన్న,ఈశ్వర్ రెడ్డి,రెడ్డి వీరయ్య గౌడ్,వేణుగోపాల్ రెడ్డి,రమణ,శ్రీనివాసులు రెడ్డి, బుడ్డారెడ్డి, బాలాజీ,సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి,సుభాష్ చంద్రబోస్, రమణారెడ్డి, తిమ్మయ్య ,వి.ఎస్.రెడ్డి,మయూరి రఘునాథ రెడ్డి,నాగార్జున, శ్రీకాంత్, నారా యణప్ప, బాలప్ప పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 80 మద్యమం బాటిళ్ళు స్వాధీనం



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం గడికోట పంచాయితీలో ఎడపల్లి గ్రామంలో సోమవారం బెల్ట్ షాపులో 80 మద్యమం బాటళ్ళు స్వాధీనం చేసుకుని శంబు బాలక్రిష్ణ అనే వ్యక్తి ని అరెస్టు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు. ఆయన సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఈ బాటళ్ళు దొరికినట్లు పోలీసు సిబ్బంది తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వాళ్ళ చెప్పారు.ప్రభుత్వం బెల్ట్ షాపులు నిర్వహించకూడదని చెప్పిన మండలంలో అత్యధికంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉందని పోలీసులు తెలిపారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని దాంతోపాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు.

# అడవి పందుల బెడద నుండి పంటలకు రక్షణ కల్పించండి

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లాలో అడవి పందుల బెడద నుండి రైతులు సాగుచేసిన పంటలకు రక్షణ కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.సోమ వారం అయన ఏపీ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి, తమ్మళ్ళపల్లి,రాయచోటి ప్రాంతాలలో రైతులు సాగుచేసిన పంటలపై రాత్రి సమయాలలో దాడులు చేస్తూ పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రాయచోటి నియోజక వర్గంలోని లక్కిరెడ్డిపల్లి,రామాపురం, వీరబల్లి సుండుపల్లె మండలాలలో రైతులు సాగు చేసిన వరి పంట ,వెరుసెనగ పంటలను నష్టం చేస్తు న్నాయని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా అడవి పందులు బారి నుండి రక్షణ కల్పించా లంటూ ఫారెస్ట్ అధికారులకు విన్నవించినా ఫారెస్ట్ అధికారులు స్పందించక పోవడంతో రైతులు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతుల పంట నష్టంపై సంబందిత అధికారులు ఆయా మండలాలలో సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలోని రైతులు ఒక వైపున కరువుతో మరొక వైపున అకాల వర్షాలతో



సాగు చేసి పంట కూడా నష్టపోతున్నారన్నారు.ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు.ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్‌ప్రారంభమవుతున్నప్పటికీ రైతుకు కావలసిన విత్తనాలు గాని,మందులు కానీ ఇంతవరకు చేకూరడం లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 90 శాతం సబ్సిడీతో విత్తనాలు,మందులు రైతులకు అందించేందుకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చిట్వేలు మండలంలో భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులు

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**చిట్వేలు,మేజర్‌న్యూస్ :** గొల్లపల్లి పంచాయతీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సిపిఐ చిట్వేలి మండల పార్టీ నాయకులు తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ చిట్వేలి మండలం భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది అన్నారు. మాలే మారెపురం పంచాయతీ పోల్లోపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 1979లో కొంత భూమిని కబ్జా చేసి రెవెన్యూ అధికారులు అండదండలతో రాత్రికి రాత్రి చదును చేసి చెట్లు నాటేదానికి సిద్ధమవుతున్న భూకబ్జాదారులు కబ్జాదారులకు అండగా నిలబడి భూమి దగ్గరే ఉండి భూమిని సదును సేపిస్తున్నటువంటి మాలే మారెపురం వీఆర్వో. ఇలా భూకబ్జాదారులకు రెవెన్యూ అధికారులే దగ్గరుండిపని చేపిస్తున్న కూడా మండల తాసిల్దార్ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఇటువంటి రెవెన్యూ అధికారులు ఉంటే ప్రజలకు న్యాయం చాలా జరుగుతాదని అన్నారు. చిట్వేలు మండలంలో ఇప్పుడు ఉన్నటువంటి తాసిల్దార్ మేడం వచ్చిన తర్వాత ఎక్కడ పట్టిన భూకబ్జాలు ఎక్కువైనాయి మరియు గ్రామాలలో భూసమస్యలవలనగొడవలు కూడా ఎక్కువ అవుతా ఉన్నాయి మరి తాసిల్దార్ ఏమి ఏమి చేస్తున్నారు గాని వారికే తెలియని పరిస్థితి ఈ విషయం జిల్లా కలెక్టర్ అయినా చిట్వేలి మండలంలో జరుగుతున్నటువంటి భూములను పరిశీలన చేసి భూకబ్జా దారులపైన కొరడా దులిపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు కట్టాలి అప్పుడే ప్రభుత్వ భూములను కాపాడగలమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా జిల్లా కలెక్టర్‌ని కోరారు.



# సింగల్ విండో ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాడా జయకృష్ణ

### ముఖ్య అతిథులుగా రాజంపేట టీడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
### రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** తమకు ఇచ్చిన పదవులను సద్వినియోగపరచుకొని,పదవికి వన్నె తెచ్చి అందరి మన్ననలు పొందాలని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం ఒంటిమిట్ట మండలం ఏకశిలా నగరం శ్రీశ్రీ శ్రీ కోదండ రామస్వామి పాదాల చెంత ఒంటిమిట్ట సింగల్ విండో ఛైర్మన్ గా కూటమి ప్రభుత్వానికి చెందిన జనసేన పార్టీ నాయకులు జయకృష్ణ డైరెక్టర్లుగా బోడిచర్ల శివ శ్రీనివాస్, గగుటూరిమౌలాలి,వారి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుహాజరై వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి మీ పదవికి న్యాయం చేస్తూ రైతుల రుణాలు కానీవారి అర్హతను బట్టి వారికి సాయం చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరడమైనది.అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలకు చెందిన నాయకులు వర్గ విభేదాలు పక్కనబెట్టి అందరం కలిసి మెలిసి పని చేసి రాబోయేస్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఒక తాటి పైకి వచ్చి కలిసిమెలిసి పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు జనసేన నాయకులుబిజెపినాయకులుసింగల్‌విండో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.






# లక్షల ఖర్చు పెట్టారు.. తిరిగి పగలకొట్టేశారు

### పట్టించుకోని అధికారులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దేవపట్ల రెడ్డివారిపల్లె పంచాయతీలలోని వంకవారి ఇండ్లు నడిమి రాజు గారి పల్లె కు సమీపంలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి చెక్ డ్యామ్లను నిర్మించింది అయితే వాటినిగుర్తుతెనివ్యక్తులుపగలకొట్టేశారు వచ్చిన నీరు వచ్చినట్లే వెళ్ళిపోతుందని స్థానికులు పేర్కొంటున్నారు చెక్ డాంలలో నేను నిలబడితే భూగర్భజలాలు పెరగడంతో పాటు నోరులేని మూగజీవాలు నీటిని తాగేందుకు ఎంతగానో ఈ చెక్ డాంలో ఉపయోగపడతాయని పలువురు చెబుతున్నారు ప్రభుత్వ అధికారులుచూసిచూడనట్లువ్యవహరించడంతో ఇలా జరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెక్ డాంలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువు కోరుతున్నారు.